www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | శనివారం 5, సెప్టెంబర్, 2026

# హో(పో)రెత్తిస్తున్నారు

## భద్రాద్రిలో గులాబీజోరు



- ప్రణాళికా బద్ధమైన"పోరు"
- ఆర్పీ నాయకత్వంలో "కారు"లో హుషారు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ...
- నియోజకవర్గ వ్యాప్తంగా సమిష్టి కార్యాచరణ
- రావులపల్లి నేతృత్వంలో బలమైన ఉద్యమాలకు శ్రీకారం
- ఎమ్మెల్యే అవినీతిపై గళ మెత్తుతూ...
- క్యాంపు కార్యాలయ ఆగడాలను ఎండగడుతూ...
- అధికార పార్టీ అడ్డదారి వ్యవహారాలు జనంలోకి వెళ్లేలా... గొంతెత్తుతున్న గులాబీ శ్రేణులు..

భద్రాద్రి రాజకీయాల్లో అనూహ్యమైన పరిణామాలు.... అధికార పార్టీలోని అంతులేని అరాచకాలను తమకు అనుకూలంగా మార్చుకునే చర్యల్లో భాగంగా ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ పోరాటాలకు పదులు పెట్టింది. అనూహ్యంగా అంది వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా గులాబీ శ్రేణులు ఒక ప్రణాళిక బద్ధంగా రూపొందించుకున్న కార్యాచరణ భవిష్యత్ రాజకీయాలకు దిశా నిర్దేశం చేసేలా ఉంది. తమ పార్టీ నుండి గెలిచి గోడ దూకిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో చోటు చేసుకుంటున్న అనైతిక కార్యక్రమాలపై బలమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన గులాబీ దండు ఆ దిశగా క్రమం తప్పని కార్యక్రమాలకు రంగం సిద్ధం చేసుకుంటుంది. ఓవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే లక్ష్యంతో పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దోపిడీ వ్యవహారాలను సైతం బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో సక్సెస్ అవుతున్నట్లుగా కనిపిస్తుంది

నివాస్ బట్టు

## ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసింది..

మహిళ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలి

భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నిరసన.

## భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి : రాష్ట్ర మంత్రి పొంగులేటి

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం

గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో : మంత్రి పొంగులేటి



**భద్రాచలం, సెప్టెంబర్ 4( భద్రాద్రిన్యూస్ ):** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు.

# వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## ఉత్సవాల బుక్‌లెట్, వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**
కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజని కుమారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన బుక్‌లెట్, వాల్ పోస్టర్‌ను శుక్రవారం కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. భక్తులకు ఉత్సవాల వివరాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు బుక్‌లెట్, వాల్ పోస్టర్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, షాబీర్ పాషా, కార్పొరేటర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన నిర్వాహకులు కోరారు.

# టీ జే ఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ ఖాసీం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4 (భద్రాద్రిన్యూస్ ):**
తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీఫ్ ) నియమితులయ్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి...BRS మాజీ MPP రేసు.లక్ష్మీ



**దుమ్ముగూడెం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 4 దుమ్ముగూడెం:**
ఎన్నికల్లో మహిళకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేకుంటే మహిళల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు కాక తప్పదని మాజీ ఎంపీపీ,దీ=హా పార్టీ మహిళా నాయకురాలు రేసు.లక్ష్మీ హెచ్చరించారు.శుక్రవారం దీ=హా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు మండలంలో మహిళకు ఇచ్చిన వాగ్దానాల బాకీ కార్డులను మహిళలకు పంపిణీ చేస్తూ ఎంపిపి రేసు.లక్ష్మీ గారు మాట్లాడుతూ "ఎన్నికల్లో గెలుపు కోసం 6 గ్యారెంటీలు,420 అబద్ధపు హామీలు,వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని 1000 రోజులు దాటినా అమలు చేయలేదని,మహిళకు నెలకు 2500,విద్యార్థినులకు స్కూటర్లు,పెళ్లి కుమార్తెకు తులం బంగారం,వంటగ్యాస్ 500 లకే లాంటి వాగ్దానాలు,హామీలను,తక్షణమే ప్రతీ ఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలకు అడక్కుండానే అనేక సంక్షేమ పథకాలను గత ముఖ్యమంత్రి ఎిషితీ గారు అమలు చేస్తే వాటిని ఎగగొట్టేందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు.పేదల, మహిళ ల కు ఇచ్చిన హామీలు ఇవ్వకుంటే,వారి ఆగ్రహంతో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దుమ్ముకొట్టుకు పోతుందని,హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దీ=హా మండల కన్వీనర్ కణితి.రాముడు, కో కన్వీనర్ వీఎ. జానీ పాషా,నాయకులు తంతరపల్లి. వెంకటేశ్వరరావు, వాగే.కృష్ణ, సొంపాక.మంగయ్య, కుంజ.గౌరమ్మ,సోడి. రాణి,జట్ల.రమణ, సొంపాక.తిరుపతమ్మ, సొంపాక.లక్ష్మీ,మీడియం.కనకమ్మ,కణితి.రమాదేవి మడకం.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి : రాష్ట్ర మంత్రి పొంగులేటి

**మొదటి పేజీ తరువాయి**
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని,మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు. అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో : మంత్రి పొంగులేటి

గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో




మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు.
ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా... భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సి డబ్ల్యూ సి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని .. తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి.. పోలవరం ప్రభావంతో జరిగే వరద ముప్పు తీవ్రతను వివరించి.. పునః పరిశీలించాలని కోరతామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..









**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసింది..**
**మహిళ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలి**
**భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నిరసన.**

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 1000 రోజుల కాంగ్రెస్ దాగా పాలన పై ఈరోజు మహిళా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది...
ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మాట తప్పిందని అన్నారు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి మొత్తానికి పథకాన్ని రద్దు చేసే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డకు నెలకి 2500 అకౌంట్ లో జమ చేస్తామని చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని చెప్పి అనేక మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని ఆరోపించారు..

**తక్షణమే మహిళా లోకానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు**

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు,వార్డు మెంబర్ కావూరు గోపి, మన్మధ, ప్రసాద్, సాయిబాబా అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, రవి,
మండల మహిళా నాయకురాలు ఎండి ముంతాజ్, తెల్లం కామేశ్వరి, కనితి రాధా, మీడియం నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, మదారి, రహిమాన్, ఖాదర్ బి, బోడామణి, సుశీలమ్మ, సలోమి, తదితర మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కృష్ణాష్టమి కోలాహలం.. ఉట్టి కొట్టిన భక్తజనం!





**సూపర్ బజార్ సెంటర్‌లో వైభవంగా వేడుకలు.. ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ పూజారి సామ్రాజ్యం**
**శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగిన చర్ల.. కన్నులపండువగా ఉట్టి కొట్టే కార్యక్రమం**

**చర్ల, సెప్టెంబర్ 4: భద్రాద్రి న్యూస్**

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని చర్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సూపర్ బజార్ సెంటర్‌లో యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి నామస్మరణతో సూపర్ బజార్ సెంటర్ మార్మోగగా, భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి ఆశీస్సులు చర్ల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రారంభమైన వెంటనే యువత ఉత్సాహంతో ముందుకు రావడంతో సందడి మరింత పెరిగింది. భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించారు. శ్రీకృష్ణుడి జయజయధ్వానాలతో సూపర్ బజార్ సెంటర్ భక్తిరసంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో చర్ల ఎంపీడీవో ఈదయ్య, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, వివిధ పార్టీల నాయకులు, యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. యాదవ సంఘాల నాయకులు తెల్లమేకల శ్రీను, హోటల్ సత్తి, నరసింహ, సంపత్, సందీప్, గౌతమ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల రాకతో సూపర్ బజార్ సెంటర్ కిక్కిరిసిపోయింది. సంప్రదాయాన్ని కాపాడుతూ, భక్తి భావాన్ని చాటుతూ యాదవ సంఘాలు నిర్వహించిన ఈ వేడుక చర్లలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కేంద్ర అభివృద్ధి పనులను తమ ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదం

**రైల్వే లైన్, విమానాశ్రయం, సింగరేణికి కేంద్రం అండగా నిలుస్తోంది: బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాండురంగాపురం నుంచి మల్కన్‌గిరి వరకు రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం భద్రాద్రి ప్రాంత అభివృద్ధికి కీలక నిర్ణయమని ఆయన అన్నారు. అయితే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తానే కేంద్రంతో మాట్లాడి ఈ ప్రాజెక్టును తీసుకొచ్చినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యక్తిగత ఘనతగా చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర బృందం సర్వేకు రావడం శుభపరిణామమని బైరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా విమానాశ్రయానికి అనువైన స్థలాన్ని గుర్తించి సహకరిస్తే, విమానాశ్రయ మంజూరుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.

**సింగరేణికి కేంద్రం అండ**

గత రెండు నెలల్లో సింగరేణికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. తాటిచెర్ల బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిందన్నారు. మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి ఇబ్బందులు కలిగించిందని ఆరోపించారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చొరవతో పీకే ఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కిందన్నారు. భవిష్యత్తులో కొయ్యగూడెం ఓసీ-3 బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. భద్రాచలంలో రెండో వంతెనతో పాటు అనేక అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజలకు ఉపయోగపడే స్థాయిలో వారి పనితీరు కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ఓటు ద్వారా తగిన సమాధానం చెబుతారని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణలో బీజేపీకి భవిష్యత్తులో మరింత బలమైన మద్దతు లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్ సెక్రటరీ దురిశెట్టి కుమార్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు నవీన్, బూర్గంపాడు మండల అధ్యక్షుడు బీరక సాయి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు జుజ్జూరు మోహనకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోల హరీష్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మహంకాళి శంకర్, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బుర్ర సతీష్, కార్మిక సెల్ కన్వీనర్ గుమలాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు, దామెర మండలాలకు 96 యూనిట్ ల పాడి గేదెల మంజూరి పత్రాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణి చేశారు.తోలుతపశువైద్యులు లబ్ధిదారులకు పాడి గేదెల పెంపకం, పశువులకు అందించాల్సిన పోషకాహారం, వ్యాధుల నివారణ, టీకాలు, వాతావరణ మార్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ...దళిత కుటుంబాల ఆర్థిక స్వావలంబన, జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.పరకాల ఇందిరా మహిళా డైరీ ద్వారా వచ్చే 2 సంవత్సరాలలో దాదాపు 40వేల కుటుంబాలకు ప్రతి ఇంటికి 2 గేదెలను అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.పాడి గేదెల పెంపకం ద్వారా పేద కుటుంబాలు స్వయం ఉపాధిని పొందుతూ తమ కుటుంబ ఆర్థిక ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు. పశువులకు సకాలంలో టీకాలు, వైద్య పరీక్షలు, పోషకాహారం అందిస్తూ ఆరోగ్యంగా పెంచితే పాల ఉత్పత్తి పెరిగి కుటుంబాలకు మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడి సురేష్ , ఏడి వెటర్నరీ డా బాలాజీ, ట్రైనర్స్ మమునూర్ వెటర్నరీ సెంటర్స్ డా రాజా బాబు,విక్రమ్, పరకాల సి ఐ ప్రవీణ్ , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడికి కఠిన శిక్ష పడాలి

**ఊకె శిరీష కుటుంబాన్ని పరామర్శించిన కల్పనా చౌదరి**




**ములకలపల్లి, సెప్టెంబర్ 4 (భద్రాద్రిన్యూస్):**

తుక్కుగూడలో జరిగిన ఘటన అత్యంత దుర్మార్గమైనదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొల్లి ఫౌండేషన్ ప్రతినిధి కల్పనా చౌదరి డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన ఊకె శిరీష కుటుంబాన్ని కల్పనా చౌదరి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి బాధలో కొల్లి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం కొల్లి ఫౌండేషన్ తరఫున శిరీష కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఫౌండేషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కల్పనా చౌదరి మాట్లాడుతూ.. బాధిత కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న ఈ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. శిరీష ఘటనలో నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై, న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కేసును వేగంగా విచారించి న్యాయం అందించాలని కల్పనా చౌదరి ఆశాభావం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ వంతు సహకారం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు

# స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా శ్రీ కృష్ణ జన్మాష్టమి సంబరాలు

**చిన్ని కృష్ణులు రాధాగోపికల వేషధారణలతో మురిసిన విద్యార్థులు.**
**ఉట్టి కొట్టే వేడుకలలో సందడే సందడి**
**ధర్మం పాటిస్తేనే విజయం వరిస్తుంది అని చెప్పిన శ్రీ కృష్ణుడి సూచనలే ఆదర్శం అంటున్న స్మార్ట్ కిడ్జ్**
**గోవర్ధనగిరి ఎత్తిన చిన్ని కృష్ణయ్య**





**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్ 4(భద్రాద్రిన్యూస్ ):-**

కృష్ణాష్టమి సంబరాలతో శుక్రవారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల మురిసిపోయింది. చిన్నారులంతా చిన్ని కృష్ణయ్య,రాధా, గోపికల వేషధారణలతో అందరిని అల్లరించారు. బృందావనంలో చిన్నికృష్ణుడు రాధాగోపికలతో పిల్లనగ్రోవి ఊదుతూ చేసిన సరదాలతో సందడి నెలకొంది. ఉయ్యాలలో ఉన్న చిన్ని కృష్ణయ్య చేసిన అద్భుతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలను రక్షించేందుకు చిన్న కృష్ణుడు గోవర్ధన గిరిని చేతితో ఎత్తడం మనుషులతో పాటు గోవులన్నీ గోవర్ధనగిరి కిందకు చేరే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. పిల్లనగ్రోవితో చిన్ని కృష్ణుడు బృందావనం అంతా కలియ తిరుగుతూ నృత్యాలు చేస్తూ సందడి చేసిన సన్నివేశాలు ప్రత్యేకంగా అలరించాయి. చిన్ని కృష్ణుడు పాదముద్రలతో పాఠశాల ఆవరణలో వేసిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల విద్యార్థులంతా బృందావనంలో చేసిన సందడితో మురిసిపోయారు. యశోద చిన్ని కృష్ణుడికి వెన్న తినిపించే సన్నివేశం, వసుదేవుడు యమునా నది దాటి శ్రీకృష్ణుని గోకులానికి తీసుకొచ్చే సన్నివేశాలు,మన్ను తినే చిన్ని కృష్ణయ్య నోటిలో విశ్వాన్ని చూసి ఆశ్చర్యపోయిన యశోద మొదలగు సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ జన్మాష్టమి వేడుకలు మన దేశంలో అంతటా నిర్వహిస్తున్నారని, శ్రీకృష్ణ పరమాత్మ ప్రజలందరికీ నిత్యం గమ్యాన్ని సూచిస్తూ, జీవితంలో కలిగే కష్టనష్టాలను పరిష్కరించుకునే విధానాన్ని తెలియజేశారని తెలిపారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితాలకు దిశా నిర్దేశం చేస్తున్నదని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి చూపిన మార్గంలోనే పాండవులు ప్రయాణించి శ్రీకృష్ణుడి ఆలోచనలను ఆచరించడం వల్లనే పాండవులు ఘనవిజయాలను సొంతం చేసుకున్నట్లుగానే విద్యార్థులు శ్రీకృష్ణుడి మార్గంలో సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశాన్ని అనుసరించాలని కోరారు. జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్
శనివారం 5, సెప్టెంబర్, 2026

# పట్టా భూములు పై నిషేధం



**తొలగించే వరకు పోరాటం చేస్తాం**
**శంకుస్థాపనలు తప్ప పనుల్లేవ్**
**1000 రోజులు పాలన అట్టర్ ఫ్లాప్**
**ఢిల్లీ నే రేవంత్ అడ్డా**
**వంటా వార్పు నిరసన లో ఎంపీ వద్ది రాజు. మాజీ మంత్రి వనమా..**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 4(భద్రాద్రిన్యూస్ ):-**
జిల్లాలో ముగ్గురు మిత్రులు ప్రజల సొమ్ములను దోచుకుంటున్నారని రాజ్యసభ సభ్యుడు పార్లమెంట్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్ది రాజు రవిచంద్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నీలాదీసారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ఇచ్చిన 420 హామీలు ఒకటి కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు.. పాలన చేతకాక నిత్యం ఢిల్లీ పెద్దల దగ్గరికి వెళ్లి మాటలు చెప్పి కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.. అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశారని ఇప్పుడు చేసేదేమీ లేక బూతు పురాణం మొదలుపెట్టారని అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే నేడు ప్రారంభోత్సవాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.కొత్త పథకాలు అమలు చేస్తామంటూ ఇంతవరకు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు కొత్త పింఛన్ ఇవ్వలేదన్నారు. రైతు కుటుంబాలు వీధిన పడితే రైతు బీమా చెల్లించలేక రైతులను మోసం చేశారని అన్నారు. ప్రతినిత్యం రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు.. రైతులకు కావలసిన యూరియా కూడా ఇవ్వలేకపోయారని అన్నారు... రాష్ట్రంలో పట్టా భూములను కూడా నిషేదిత జాబితాలో పెట్టి అక్రమంగా. డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. నిషిద్ధత భూములపై నిషేధం ఎత్తు వేసే వరకు టిఆర్ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు మన జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు.. గత ప్రభుత్వం నిర్మాణం చేసిన సీతారామని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి కనీసం జిల్లాకి సాగునీరు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.. మాజీ మంత్రి వనమ వెంకటేశ్వరా మాట్లాడుతూ ఎంపీ వద్దిరాజు కొత్తగూడెం ప్రజలకు అండగా ఉంటారని ఆయనకి నిరంత మద్దతు ఇవ్వాలని కార్యకర్తల ను కోరారు.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం అయినా ని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ప్రజలు విసిగిపోయారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారని అన్నారు... ఈ వంట వార్పు కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, కిలారీ నాగేశ్వరావు , కార్పొరేటర్లు సింధు తపస్వ,గుణ చరిత,రాంబాబు,మధు చంద్,సాగర్ శ్రీవల్లి వీరమ్మ, కొట్టి వెంకటేశ్వర్లు, భీమా శ్రీధర్,మంతపురి రాజ్ గౌడ్,మల్లెల రవిచంద్, బాధవత్ శాంతి, అనుదీప్,రాజేష్.లావుడ్యా సంపూ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ఛలో హైదరాబాద్ బాట పట్టండి

**-పిఆర్సి, డిఏ ప్రకటించాలి**
**-ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలి**
**-హెల్త్ కార్డులు పెన్షనర్ల పాట్లు**



**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్ 4 (భద్రాద్రిన్యూస్ ):-**
పెన్షనర్ల, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులు, న్యాయం, గౌరవం కోసం ఈనెల 10 న హైదరాబాద్ లో జరిగే హక్కుల సాధనసభలో వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) రాష్ట్ర కార్యదర్శి వీమేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు. శుక్రవారం నాడు ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశం కృషిభవన్ లో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన పరిశపుల్లయ్య మాట్లాడుతూ.. పెన్షనర్లు, ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కులు, న్యాయం, గౌరవం కోసం ఈనెల 10 న జరిగే హక్కుల సాధన సభలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పిఆర్సి సత్వరం ప్రకటించాలని,డిఏ మంజూరు చేయాలని,హెల్త్ స్కీమ్ సక్రమంగా నిర్వహించాలని, పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలని, పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం జరిగేవరకు జేఏసి తన ఉద్యమ కార్యాచరణ కొనసాగించాలని రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం కోరారు. పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని జిల్లా ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్ కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు కనపర్తివెంకటేశ్వర్లు, పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, బోజెడ్లకృష్ణకుమారి, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ఊడుగు సుధాకర్ రావు, యండిహుస్సేన్ పివిఆర్కెవి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

# హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మార్గదర్శకులు: పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి**





**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలు, త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.దహార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని చాటుతూ వివిధ కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, మానవీయ విలువలు, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను బోధిస్తూ వారి భవిష్యత్తుకు పునాది వేస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి, విద్యా రంగానికి అందించిన సేవలను ఆమె స్మరించుకున్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడమే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి

**ఎల్.ఐ.జి, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు గల అవకాశాలను పరిశీలించాలి**
**అధికారులు విచారణ పూర్తి చేసి, వెంటనే ఖమ్మం ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరపాలి**
**ఈ మేరకు ఖమ్మం జిల్లా డబ్ల్యూజేఐ సమావేశంలో తీర్మానాల ఆమోదం**
**ప్రభుత్వం స్పందించని పక్షంలో పోరాటం తప్పదని స్పష్టం చేసిన రాష్ట్ర నేత ఎన్.ఎస్. రావు**
**డబ్ల్యూజేఐ సభ్యులకు జాతీయ డిజిటల్ మెంబర్షిప్ కార్డుల అందజేత**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు 4 (భద్రాద్రిన్యూస్):**
దశాబ్దాలకు పైగా గంపెడాశతో ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు, తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు ఎల్.ఐ.జి, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించింది. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. అలాగే ఖమ్మం ప్రెస్ క్లబ్ పై జరుగుతున్న విచారణను తక్షణమే పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత జిల్లా అధికార్లకు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం ఖమ్మంలోని ఎన్.ఎస్.పి రామాలయం ఫంక్షన్ హాల్లో యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా డబ్ల్యూజేఐ సమావేశంలో ఈ మేరకు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ మెంబర్షిప్ ఫామ్స్ పూర్తి చేసిన సభ్యులకు డబ్ల్యూజేఐ నేషనల్ కమిటీ జారీ చేసిన 'డిజిటల్ మెంబర్షిప్ కార్డులు' అందజేయడంతో పాటు, సభ్యుల నుండి సభ్యత్వ అంగీకార పత్రాలను స్వీకరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 'డబ్ల్యూజేఐ' మాత్రమే సభ్యులకు అత్యంత పారదర్శకంగా జాతీయ డిజిటల్ మెంబర్షిప్ కార్డులను అందజేస్తుంది.

అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి ఎన్. ఎస్ రావు మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించక పోవడం విచారకరమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా, ఇంత వరకూ ఈ సమస్య కొలిక్కి రాలేదన్నారు. ఇక ఏ మాత్రం తాత్సారం చేయకుండా తక్షణమే జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే, డబ్ల్యూజేఐ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు అనేక పోరాటాలు సాగించడంతో పాటు పలు జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరినట్లు చెప్పారు. అలాగే, స్టేట్ బస్ పాసులపై అధనంగా విధించిన టోల్ టాక్స్, సెస్ అను తొలగించాలని టీజీ ఆర్టీసీ ఎం.డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇకపై కూడా జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ రాజీలేని పోరాటాలు సాగిస్తుందని ఎన్. ఎస్ రావు స్పష్టం చేశారు.

సమావేశంలో డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ మరియు ప్రెస్ క్లబ్ ఇంచార్జి కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, గోగుల నారాయణ రావు, మోడెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బోడపట్ల సతీష్, పసుపులేటి ఉపేందర్, పొనకంటి ఉపేందర్ రావు కొత్తగా డబ్ల్యూజేఐలో చేరారు.

భద్రాద్రి న్యూస్

శనివారం 5, సెప్టెంబర్, 2026

# ఐక్యంగానే ఉన్నాం.. మరింత సంక్షేమం దిశగా పాలన

**సురేఖ తొలగింపు బాధే కానీ తప్పదు**
**కార్పోరేషన్లో జూబ్లీహిల్స్ తరహా వ్యూహం**
**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**
**ఐజెయు మీట్ ద ప్రెస్ లో కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4 (భద్రాద్రిన్యూస్):**
కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని భిన్నాభిప్రాయాలు ఉన్నా ఐక్యంగా పనిచేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని కలుపుకుపోతూ సమర్ధులైన వారికి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సిటీ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో మీట్ ద ప్రెస్ నిర్వహించారు. టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య ఐక్యత లేదని లక్షణరేఖలు గీసుకుని పనిచేస్తున్నారన్న ప్రశ్నకు సత్యనారాయణ స్పందిస్తూ అది ప్రచారం మాత్రమేనని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంత్రులు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కాంగ్రెస్ కార్యాలయానికి సైతం ముగ్గురు మంత్రులు వస్తున్నారని కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారని ఆయన తెలిపారు. కొండా సురేఖ తొలగింపు బాధకరమేనని ఓబిసి బిడ్డగా ఆమె తొలగింపు పట్ల ఆవేదన ఉన్నా ప్రస్తుత పరిస్థితులు తొలగింపుకు కారణమైన అంశాల పట్ల కాంగ్రెస్ అధి నాయకత్వంతో ఏకీభవిస్తున్నానని సత్యనారాయణ తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వాలు మారినా పాలనకు సంబంధించిన అంశాలు కొనసాగుతాయని రాజీవ్ సాగర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గోదావరిపై ఎత్తిపోతలు ప్రారంభించిందని దాని పేరు మార్చి సీతారామ పేరుతో బిఆర్ఎస్ కొనసాగించిందని దానిని కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుందన్నారు. సీతారామ పట్ల నిర్లక్ష్యం లేదని గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మంజిల్లాకు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ లోటు బడ్జెట్తో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రారంభమైందని బిఆర్ఎస్ ఉద్యోగుల వేతనాలు ఇవ్వలేక పదవీ విరమణ గడువును పొడిగించిందని, రీయంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచిందని బిఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్ పార్టీ సరిచేస్తూ పాలనను గాడిలో పెడుతుందన్నారు. 22ఏ పై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అధికారుల తప్పిదాల కారణంగా సమస్య తలెత్తిందని దానిని వీలైనంత మేర రైతాంగానికి నష్టం జరగని రీతిలో పరిష్కారం ఉంటుందని కేటిఆర్, హరీష్ రావులు బిఆర్ఎస్ పార్టీ దానిని రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో విఫలమైందన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని సత్యనారాయణ తెలిపారు. మరో రెండేళ్ళు సమయం ఉందని ఈ రెండేళ్ల కాలంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తుది బిల్లులకు సంబంధించి సత్వర చెల్లింపులు జరిగేవిధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ముగ్గురు మంత్రులతో తనకు సఖ్యత ఉందని డిసిసి నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వివిధ శాఖల ద్వారా సమన్వయం చేస్తున్నామన్నారు. కార్పోరేషన్ ఎన్నికలపై కదిలిక లేదన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా వ్యూహాన్ని ఖమ్మంలో అమలు చేస్తామని బిఆర్ఎస్ తమకు సరైన పోటీ కాదన్నారు. మాకు ప్రచారానికి పది రోజులు చాలునని ఆయన సమాధానం ఇచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని ఖమ్మం సొసైటీ స్థలాల పంపిణీకి సంబంధించి త్వరలో మంత్రుల దృష్టికి, పిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకుపోతామన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి డిసిసి అధ్యక్షునిగా కృషి చేయడంతో పాటు ఇండ్ల స్థలాల సాధనకు జర్నలిస్టులతో కలిసి పనిచేస్తానన్నారు. మీట్ ద ప్రెస్కు ముందు నూతి సత్యనారాయణ గౌడ్ను టియుడబ్ల్యూజె (ఐజెయు) ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంక అధ్యక్షులు కనకం సైదులు, ఐజెయు నాయకులు వనం వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి శ్రీనివాస్, మోహినుద్దీన్, సీ పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా బి శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4( భద్రాద్రి న్యూస్):–**



ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాల అభివృద్ధికి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ ను ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా జిల్లా విద్యాశాఖ ప్రకటించింది గురుపూజోత్సవం సందర్భంగా శనివారం విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో వారికి పురస్కారాన్ని అందించనున్నారు మంగళ గూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డు లభించడం పట్ల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు

# ఎస్సీ కాంప్లెక్స్ బాలుర హాస్టల్స్‌లో విద్యార్థులకు ధ్యాన శిక్షణ కార్యక్రమం



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4( భద్రాద్రి న్యూస్ ):–సుస్మన్ క్రియా యోగ హైదరాబాద్ ఆధ్వర్యంలో, శిక్షకులు శ్రీలత , లత నేతృత్వంలో శుక్రవారం ఖమ్మంలోని ఎస్సీ కాంప్లెక్స్ బాలుర హాస్టల్స్‌లో విద్యార్థులకు మెడిటేషన్ (ధ్యానం) కార్యక్రమం నిర్వహించారులి. ఈ సందర్భంగా విద్యార్థులకు ముద్ర, శ్వాస, ఓంకారం, ధ్యానం తదితర అంశాలపై అవగాహన కల్పించి, ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనా విధానం పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు కోటపాటి రుక్మారావు, టి .స్టాలిన్, ఎన్.రమేష్ నాల్గవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలకు బీఆర్ఎస్ బాకీ కార్డు

**ప్రజా సమస్యలను ప్రశ్నిస్తూ గ్రామాల్లో ప్రజలకు 'బాకీ కార్డుల' పంపిణీ**



**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 4**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి నాంది పలికారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నర్సింహమూర్తి, మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆదేశాల మేరకు వీరభద్రవరం గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వీరభద్రవరం గ్రామ సర్పంచ్ షోలం హోంపతి, బీఆర్ఎస్ నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలులో జరిగిన వైఫల్యాలను వివరిస్తూ 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# జయ శ్లోక స్కూల్‌లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణలు.. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు**
**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**
స్థానిక శ్రీ జయ శ్లోక ( ఎస్ జె ఎస్ ) హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలో తల్లిదండ్రులు ముస్తాబు చేసి పాఠశాలకు తీసుకురావడంతో పాఠశాల ప్రాంగణం బృందావనాన్ని తలపించింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బలి చక్రవర్తి--వామనుని వృత్తాంతాన్ని వివరించే స్కిట్, ద్వారకలో శ్రీకృష్ణుడు చేసిన చిలిపి చేష్టలను రూపకంగా ప్రదర్శించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జై శ్రీకృష్ణ నామస్మరణతో పాఠశాల వాతావరణం భక్తిసంద్రంగా మారింది. పేరెంట్స్ సైతం ఉత్సాహంగా పాల్గొని పాటలు పాడుతూ అలరించారు. వారికి నిర్వహించిన ఫన్ గేమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షిఫాలీ జగదీష్ శర్మ మాట్లాడుతూ.. కృష్ణాష్టమి వేడుకలతో పాఠశాల మొత్తం ద్వారక, బృందావనాలను తలపిస్తోందని అన్నారు. బొమ్మలకొలువు, బృందావనం సెట్టింగ్స్ ఏర్పాటు చేసి శ్రీకృష్ణుడిని పాఠశాలకు రప్పించిన అనుభూతి కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కాళీయ మర్ధనం కథ ద్వారా విద్యార్థులకు అనేక మంచి విషయాలను తెలియజేశామని, శ్రీకృష్ణుని జీవితం నుంచి ఎన్నో విలువలను నేర్చుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అహంకారం పనికిరాదని, తల్లి ప్రేమకు వెలకట్టలేమనే సందేశాన్ని విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిపై శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. తమ పిల్లలకు భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, విలువలను పరిచయం చేస్తూ వాటిని కాపాడుతున్న శ్రీ జయ శ్లోక స్కూల్ యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అభినందించారు.

# అక్రమ పట్టాల రద్దు కోసం న్యాయ పోరాటం

**అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం: గోండ్వానా సంక్షేమ పరిషత్**

**ఫిర్యాదులు ఎన్నిసార్లు చేసినా, అక్రమ పట్టాలపై రెవెన్యూ శాఖ మౌనం ఎందుకు?**

**మరికల (జెడ్)లో భూ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి**

**త్వరలో హైకోర్టును ఆశ్రయించి పట్టా మార్పిడిని సవాల్ చేస్తాం**



**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 4:**
వలస గిరిజనేతరులకు ఇచ్చిన అక్రమ పట్టాలను రద్దు చేసి, ఏజెన్సీ ప్రాంతాల్లో భూ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ఎంబీ గెస్ట్‌హౌస్ ఆవరణలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పూనెం ప్రతాప్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల భూబదలాయింపులను నిరోధించేందుకు అప్పటి ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఎల్‌టీఆర్, 1/70, పీసా చట్టాలను కొంతమంది రెవెన్యూ అధికారులు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. వెంకటాపురం మండలం ఓమరికల (జెడ్)లో అనేక భూ అక్రమాలు జరిగాయని, ఇందుకు సర్వే నంబర్లు 120, 122, 123లో గిరిజనేతరుల పేర్లపై వందల ఎకరాలకు అక్రమంగా పట్టాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని పూనెం ప్రతాప్ తెలిపారు. డిజిటల్ రికార్డులను తారుమారు చేస్తూ భూభారతి డిజిటల్ ల్యాండ్ రికార్డుల్లో నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుల పేర్లు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు పత్రాలతో 1/70 నిబంధనలను ఉల్లంఘించి భూమి హక్కు పత్రాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ, ఈ వ్యవహారం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ అక్రమ పట్టాల విషయమై మండల రెవెన్యూ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని పూనెం ప్రతాప్ మండిపడ్డారు. భూ అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి అక్రమ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల నుంచి స్పందన రాకపోతే త్వరలో హైకోర్టును ఆశ్రయించి పట్టా మార్పిడిని సవాల్ చేస్తామని పూనెం ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి రాజేష్, తాటి లక్ష్మయ్య, భీమయ్య, సిద్ధు, చంటి, కొమరయ్య, రమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుకు అభినందనలు..

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**
వృత్తిపరంగా ప్రవృత్తి పరంగా ఇటు పాఠశాల పిల్లలకు అటు సమాజానికి విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 5 సెప్టెంబర్ జిల్లా కేంద్రం కొత్తగూడెంలో గౌరవ జిల్లా ప్రజా ప్రతినిధులు సమక్షంలో జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అవార్డు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న భద్రాచలం ఉత్తమఉపాధ్యాయులు టి రమ పీజీహెచ్ఎం , బి అరుణ (ఆంగ్లము) జడ్పీహెచ్ఎస్ భద్రాచలం, పి ఎస్ వి ప్రసాద్ బాబు (ఆంగ్లము) జెహెచ్ఎస్ భద్రాచలం లను భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు భద్రాచలం మండల అన్ని సంఘాల బాధ్యులు పిఆర్టియు మండల బాధ్యులు టి రామకృష్ణ, బి కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు ఎస్ విజయ్ కుమార్, కే శ్రీనివాసరావు, పి ఎస్ వి ప్రసాద్ బాబు, ఆట సంఘ నాయకులు కలం సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

## నూతన సీఐ శ్రీనివాస్‌ను కలిసిన ముప్పారం పాలకవర్గం

ధర్మసాగర్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను ముప్పారం గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా సర్పంచ్ గుంటుపల్లి రేణుక మాట్లాడుతూ మండలంపై, శాంతిభద్రతలపై పూర్తిస్థాయి అవగాహన కలిగిన అధికారి సీఐగా బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ముప్పారం గ్రామంలోని పలు సమస్యలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను సీఐ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే విలేజ్ క్యాబినెట్ రూపొందించిన డైరీని సీఐకి అందజేశారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, విలేజ్ క్యాబినెట్ సభ్యులు వెల్దండి శ్వేతా సాగర్, గడ్డం గణేష్, సునీత బాలస్వామి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానికి దిక్సూచి శ్రీకృష్ణ పరమాత్ముడు

**ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4( భద్రాద్రిన్యూస్):–**



శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా దేశమంతటా పల్లెల్లో, గ్రామాలలో, నగరాలలో పట్టణాలలో జరుపుకునే వేడుకలు లో భాగంగా బాలకృష్ణుడు గా ఉన్నప్పుడు గోపికలు ఉట్టిపై దాచిన వెన్నను దొంగిలించడానికి చేసిన ప్రయత్నాలను కులాల వర్గాలకతీతంగా ముఖ్యంగా యాదవులుఈ రోజు ఉట్లు కొట్టే కార్యక్రమం పండుగ వాతావరణం గా, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం 17వ డివిజన్ టీచర్స్ కాలనీ,ప్రకాష్ నగర్, చింతకాని మండలం కొదుమూరు, వైరా మండల అష్ణ గుర్తి గ్రామాల్లో జరిగిన కృష్ణాష్టమి ఉత్సవాలలో డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాగనబోయిన రాజారాం లు పాల్గొని యాదవ యువకులను ప్రోత్సహిస్తూ, ఉట్టి తాడును గుంజడం, పోయడం లాంటి సంబరాలు జరిపారు. అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ

మూగజీవాలను కంటికి రెప్పలా కాపాడుతూ, గోవులను సంరక్షిస్తూ అమాయకంగా జీవించే యాదవుల వంశంలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు దశావతారం లో భాగంగా గోవులను ఇష్టపడే గోవిందునిగా, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించే శ్రీకృష్ణ పరమాత్మునిగా పరిపూర్ణమైన భగవంతుడిగా అవతరించిన మన యాదవ కులం ఎంతో పవిత్రమైనదని పురాణాలు చరిత్రలు చెబుతున్నాయి. ఇప్పటివరకు తిరుపతి వెంకటేశ్వర స్వామి నికూడా ప్రతిరోజు మొట్టమొదటి దర్శనం మన యాదవులకు మాత్రమే ఉండడం మన అదృష్టంగా భావిస్తున్నాను.

మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు బోధించిన గీతోపదేశం యుగాలు మారినా తరాలు మారినా ప్రపంచవ్యాప్తంగా ధర్మానికి దిక్సూచిగా నిలబడిందని, అలాంటి మహాగ్రంథమును ప్రతి ఒక్కరి ఇంటిలో ఉంచుకోవాలని, ఈ కార్యక్రమం జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కాటమరాజు ప్రతాపరుద్రుడు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి యాదవులంతా రాజ్యాలను పాలించారని, వారి కాలంలో ప్రజలు సుఖశాంతులతో జీవించారని చరిత్రలు చెబుతున్నాయి. అందుకే మన యాదవులంతా ఐక్యంగా ఉంటే గతంలో కోల్పోయిన వైభవాన్ని ఉత్తర భారత దేశంలో లాగా మనం కూడా ఇక్కడ సాధించ వచ్చని పిలుపునిచ్చారు., ఈ ఉత్సవ కార్యక్రమంలో నాగన్న బోయిన నాగరాజు, కొమ్ము శ్రీశైలం, కొమ్ము మల్లయ్య, మట్టపల్లి వెంకన్న, కొమ్ము శ్రీను, అవిరేని శ్రీను, వీరబోయిన సైదులు, అఖిలభారత యాదవ మహాసభ నాయకులు, కార్యకర్తలు, వృద్ధులు బాలురు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చదువుతోనే జీవితాల్లో వెలుగులు.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**దాతల అండతో ఆదివాసీ విద్యార్థులకు భరోసా..విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి: గాదంశెట్టి ప్రసన్నలక్ష్మి**




**చర్ల, సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**
విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని గాదంశెట్టి ప్రసన్నలక్ష్మి అన్నారు. చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్థులకు ఆమె దంపతులు చేయూత అందించారు. వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు––ప్రసన్నలక్ష్మి దంపతుల కుమారుడు నరసింహ దేవ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు 50 కిలోల బియ్యం, భోజనం, బిస్కెట్లు, పెన్నులు, పండ్లు అందజేశారు. అనంతరం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రసన్నలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.
ఆదివాసీ చిన్నారులకు వనవాసీ కళ్యాణ పరిషత్ ద్వారా విద్యను అందించడం సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను ఏమాత్రం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే జీవితంలో ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు.

**దాతల సహకారంతోనే నిలయం నిర్వహణ**

నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నిలయానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం లేదని, కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల నుంచి నేరుగా నగదు సేకరించకుండా, వారి ద్వారా అవసరమైన వస్తువులను సమకూర్చుకుంటున్నామని వివరించారు.(గాదంశెట్టి ప్రసన్నలక్ష్మి దంపతులు వివిధ సందర్భాల్లో విద్యార్థుల చదువులకు, అవసరాలకు సహకరిస్తుండటం అభినందనీయమన్నారు. పేద ఆదివాసీ విద్యార్థులపై వారు చూపుతున్న ప్రేమాభిమానాలు, సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచిగా విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, గాదంశెట్టి సుధారాణి, నంబూరి అశ్విని, లక్ష్మీ నర్సింహ దివిత, లేక్యశ్రీ, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి నేషనల్ లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

**కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ : పి.వెంకన్న**
కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా, మీరు గాని లేక మీకు తెలిసిన వారు డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు గాని,మైనర్ డ్రైవింగ్ కేస్ లలో మీ యొక్క వాహనం సీజ్ చేయబడితే తేదీ 07-09-2026 సోమవారం నుండి12-09-2026 శనివారం రోజు వరకుహన్మకొండ సెకండ్ క్లాస్ కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉంది కావున మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే, మీరు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును.
ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు2020 నుండి 2024 మధ్యలో మీ యొక్క ద్విచక్ర వాహనాలు డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా కేసు, పెండింగ్ చలాన్ కేసులో, ఇతర ఏదైనా కారణం తో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారికి పట్టుబడి, అట్టి వాహనం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి ఆధీనంలో ఉన్నచో, అట్టి వాహనంకి సంబంధించిన సరియగు పత్రాలు తీసుకొని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వచ్చి మీ వాహనాన్ని తీసుకొని వెళ్లగలరని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,పి.,వెంకన్నవాహనదారులకు విజ్ఞప్తి చేశారు. పూర్తి సమాచారం కోసం కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.వెంకన్న. 8712685110, బి.దయాకర్, కోర్ట్పీసీ,8712544834,సంప్రదించాలనితెలిపారు.

# శిరీష హత్యపై మంత్రి పొంగులేటి ఆవేదన





**నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు.. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**మృతురాలి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్స్, రూ.5 లక్షల చెక్కు అందజేత**

**ములకలపల్లి, సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**
సవ్యసమాజం తలదించుకునేలా గిరిజన యువతి ఊకే శిరీష హత్యకు గురికావడం అత్యంత దారుణమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



శుక్రవారం ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామంలోని శిరీష స్వగ్రామానికి వెళ్లిన మంత్రి పొంగులేటి.. మృతురాలి తల్లి, అన్న, వదిన, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గతంలో నిర్వహించిన జాబ్‌మేళాలో పాల్గొని ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగం పొంది కుటుంబానికి అండగా నిలిచేందుకు హైదరాబాద్ వెళ్లిన శిరీష దారుణ హత్యకు గురికావడం తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి అన్నారు. ఆ తల్లి ఆవేదనకు, ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోయానని, ఆమె మనోవేదన తనను కలచివేసిందని పేర్కొన్నారు.

### కుటుంబానికి ప్రభుత్వ సహాయం

రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతురాలి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్స్‌తో పాటు రూ.5 లక్షల చెక్కును మంత్రి పొంగులేటి అందజేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఐటీడీఏ పీఓ రాహుల్, హౌసింగ్ పీడీ సవయ్ రామ్ తదితరుల సమక్షంలో ఈ సహాయాన్ని అందించారు.

### వసతి గృహంపై సమగ్ర విచారణ

అనంతరం హైదరాబాద్‌లో శిరీష హత్య జరిగిన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీపీతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. శిరీష హత్య జరిగిన వసతి గృహాన్ని తక్షణమే తనిఖీ చేసి, ఆసుపత్రికి అనుసంధానమైన వసతి గృహంలో భద్రతా చర్యలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

అవసరమైతే సంబంధిత ఆసుపత్రిని సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. హత్యకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్‌లో ఆసుపత్రి, వసతి గృహాలకు సంబంధించిన వారి పేర్లు ఎందుకు చేర్చలేదనే అంశాన్ని పరిశీలించి అవసరమైతే అదనంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ములకలపల్లి తహసీల్దార్ స్వాతి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గురువుల ప్రేరణతోనే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదిగాను

## నన్ను తీర్చిదిద్దిన గురువులే నా విజయానికి మూలస్తంభాలు: పెసర ప్రభాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4 (భద్రాద్రి న్యూస్):**
"ఒక మంచి టీచర్ వందలాది మంది మంచి పౌరులను తయారు చేయగలరు" అనే మాటకు నిదర్శనంగా నిలిచారు బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ తిరుమల వెంకటరెడ్డి. బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదేళ్లపాటు విద్యనభ్యసించిన తనకు వెంకటరెడ్డి సార్ సోషల్, ఇంగ్లీష్ బోధించేవారని ఖమ్మం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పాఠ్యాంశాలను క్రమపద్ధతిలో బోధించడంతో పాటు విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, విద్యార్థిగా తమ బాధ్యత, కుటుంబంలో పిల్లలుగా నిర్వర్తించాల్సిన బాధ్యత, సమాజంలో పాటించాల్సిన నైతిక విలువలను వెంకటరెడ్డి సార్ నేర్పించారని ఆయన గుర్తుచేసుకున్నారు. వెంకటరెడ్డి సార్‌తో పాటు ఉపాధ్యాయులు శ్రీ సుభాష్ చంద్రబోస్, శ్రీ రామారావు, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ ప్రసాద్, జమీల్ సార్, రాజు సార్, కృష్ణకుమారి మేడమ్, సరోజినీ మేడమ్, శ్రీ చంద్రశేఖరరావు తదితరులు అందించిన విద్య, ప్రేరణ తన జీవితానికి మార్గదర్శకంగా నిలిచాయని ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బయ్యారం మండలంలోని ఇర్సులాపురం వంటి గ్రామీణ ప్రాంతం నుంచి తన విద్యా ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం, ప్రస్తుతం ఖమ్మం జిల్లా విద్యాశాఖలో అకాడమిక్ మానిటరింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహించడం వెనుక తన గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వం ఎంతో ఉందన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన అనంతరం తనను తీర్చిదిద్దిన గురువులే స్వయంగా సన్మానించడం తన జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని అనుభూతిగా అభివర్ణించారు. "విద్యార్థి జీవితంలో గురువు చెప్పే ఒక్క మంచి మాట కూడా భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది. నన్ను తీర్చిదిద్దిన నా గురువులందరికీ జీవితాంతం రుణపడి ఉంటాను" అని పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



# 5 సెప్టెంబర్ న భద్రాచలం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవం

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**
జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు మేరకు భద్రాచలం నందు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ఎంపిక చేసిన ఎనిమిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను 5 సెప్టెంబర్ న స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో సాయంత్రం మూడు గంటల నుండి అవార్డు ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. రత్నకుమారి (బయాలజీ) కె.పుష్పలత ఫీజికల్ సైన్స్ జడ్.పి.జి.హెచ్.ఎస్ భద్రాచలం, బి . జయ బాబు బయాలజికల్ సైన్స్ , పి నాగమణి భద్రాచలం, అరుణకుమారి ఎంపీపీస్ లంబాడి కాలనీ, ఎస్ ఆశాలత ఎంపీ యుపిఎస్ జగదీష్ కాలనీ, ఎస్ శ్రీదేవి ఎంపీపీస్ రెవిన్యూ కాలనీ, జి తిరుమల కుమారి ఎంపీపీస్ తాత గుడి సెంటర్



ఎంపికైనట్లు బెక్కంటి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో మండలంలో పాఠశాలల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న 8 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానిస్తామని దానికి అన్ని సంఘాల సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. సందర్భంగా భద్రాచలం మండల అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధ్యులు టి రామకృష్ణ, బి కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు ఎస్ విజయ్ కుమార్, కే శ్రీనివాసరావు, పి ఎస్ వి ప్రసాద్ బాబు, ఆట సంఘ నాయకులు కలం సత్యనారాయణ పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే: ఎమ్మెల్యే నాయిని..

సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, వాటిని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పార్టీలకు అతీతంగా పండుగలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 61వ డివిజన్ నవయూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత సంప్రదాయాలను కొనసాగిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.



# హో(పో)రెత్తిస్తున్నారు

## భద్రాద్రిలో గులాబీజోరు





అధికార పార్టీలో నెలకొని ఉన్న అనైతిక వ్యవహారాలు ప్రతిపక్ష బి ఆర్ ఎస్ కు కలిసి వస్తున్నాయా.,? నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న వసూళ్ల రచ్చ హస్తం పాలిట భస్మాసుర హస్తం కానుందా...? భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దోపిడీ వ్యవహారాలు ప్రతిపక్షాలకు ప్రచారహస్త్రాలుగా మారుతున్నాయా...? కాంగ్రెస్ లో కొనసాగుతున్న అనైతిక వ్యవహారాలు భవిష్యత్ రాజకీయాల్లో కారు పార్టీకి అనుకూలంగా మారబోతున్నాయా....? అనే ప్రశ్నలకు దాదాపు అవుననే సమాధానం చెప్పొచ్చు... భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని "వసూళ్ల" శాపం వెంటాడే ఆనవాయితీ ఉంది. గత ఎన్నికల్లో దళిత బంధు పేరుతో జరిగిన మోసాలు వసూళు ఆ పార్టీకి తీరని నష్టాన్ని తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఆ వసూళ్ల వలలో చిక్కుకొని విలవిలలాడుతున్న పరిస్థితి నెలకొంది. నాడు దళిత బంధు రూపంలో ప్రజా వ్యతిరేకతను చవిచూసిన కాంగ్రెస్ నేడు నిరుద్యోగులను మోసం చేసిన వ్యవహారంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇప్పిస్తానని పేరుతో ఎమ్మెల్యే సీసీ రూ. 10 కోట్ల ను వసూలు చేసిన వ్యవహారం అధికార పార్టీకి మాయని మచ్చలా మిగిలింది. ఈ సంఘటన కంటే ముందే మరో రెండు వసూళ్ల వ్యవహారాలు పార్టీకి చెడ్డ పేరు తెచ్చిపెట్టిన నేపథ్యంలోనే తాజాగా ఎమ్మెల్యే సీసీ చేసిన భారీ దోపిడీ కార్యక్రమం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగానే మారింది. ఈ వ్యవహారంలో అధికార పార్టీ ఎదురుదాడి పేరుతో అనైతికంగా సమర్ధించుకునే ప్రయత్నం చేస్తున్న ప్రజల్లో ఒక వ్యతిరేకమైన భావం మాత్రం వచ్చేసింది. అధికార పార్టీలో నెలకొని ఉన్న ఈ పరిణామాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఎండగట్టే పనిలో పడింది. భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ఎమ్మెల్యే సీసీ వ్యవహారంపై ఇటీవల ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. నిరుద్యోగులకు బాసటగా బిఆర్ఎస్ ఉంటుందని నిరుద్యోగుల నుండి దోచుకున్న రూ 10 కోట్లు తిరిగి వారికి ఇచ్చేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే సీసీ చేసిన దోపిడీ రచ్చ బి ఆర్ ఎస్ భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ కు వేదికగా మారనుంది. కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో ఎండ గట్టేందుకు ఒక బలమైన అస్త్రాన్ని చేజిక్కించుకున్న గులాబీ శ్రేణులు ఆ దిశగా పోరాటాలకు సిద్ధం అవుతున్నారు.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనైతిక వ్యవహారాలకు అడ్డాగా మారిన వ్యవహారాలను బిఆర్ఎస్ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తుంది. నిరుద్యోగ యువతను మోసం చేసిన అంశాన్ని కీలకంగా తీసుకొని కీలకంగా చేసుకొని కారు పార్టీ ముందుకెళ్తుంది.

### ప్రభుత్వ వైఫల్యం ఎండగట్టేలా :

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితులను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ జనంలోకి వెళ్తుంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భద్రాచలం నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ బలమైన కార్యక్రమాలను చేపడుతుంది. భద్రాచలం కేంద్రంగా ఇటీవల చేపట్టిన బైక్ ర్యాలీ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ నేతృత్వంలో భారీ స్థాయిలో సాగిన బైక్ ర్యాలీ విజయవంతం కావడంతో గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకుంది. చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో భద్రాద్రి గులాబీ మయమైంది. మరోసారి భద్రాచలం నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నట్లుగా భావించే పరిస్థితులు నెలకొన్నాయి

## వెంకటాపురంలో "భారీ ర్యాలీ"



అధికార పార్టీ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ఎండగట్టే దిశగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం నియోజకవర్గం లోని వెంకటాపురం మండలం లో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు గులాబీ శ్రేణులు సన్నద్ధమయ్యాయి. ఆ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి నేతృత్వంలో వందలాది బైక్లతో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించే దిశగా మండల పార్టీ ఏర్పాట్లు చేస్తుంది. గొడవర్తి మార్క్ కార్యాచరణతో జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనేలా సన్నాహాలు చేస్తున్నారు. ఈ ర్యాలీలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ బాబు భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ పాల్గొననున్నారు.